ముగిసిన బార్ అసోసియేషన్ ఎన్నికలు

ప్రజాశక్తి - ఆలమూరు

స్థానిక కోర్టు పరిధిలోని బార్ అసోసియేషన్ ఎన్నికలు శుక్రవారంతో ముగిశాయి. ఇప్పటికే అధ్యక్షునిగా సలాది వీరవెంకట సత్యనారాయణ మూర్తి, ఉపాధ్యక్షునిగా ఎస్.సత్యనారాయణ, కార్యదర్శిగా ఎం.మహేశ్వరరావు, కోశాధికారిగా బి.విద్యాప్రసన్న ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం విదితమే. అయితే జాయింట్ సెక్రెటరీకి పోటీ ఏర్పడటంతో శుక్రవారం నిర్వహించారు. అయితే ఈ పదవికి ఎన్నికల బరిలో జి.రాజశేఖర్, ఏ.జోగానందరావులు పోటీ పడ్డారు. బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారిగా ఎ.బిందు మాధవరావు వ్యవహరించారు.ఎలక్షన్ అధికారి సమక్షంలో అభ్యర్థులకు వచ్చిన ఓట్లను లెక్కించారు. మెజారిటీ ఓట్లు జి.రాజశేఖర్‌కి రావడంతో ఆయన జాయింట్ సెక్రెటరీ పదవిని కైవసం చేసుకున్నారని ఎన్నికల అధికారి ఈ సందర్భంగా తెలిపారు.

జూన్ 1న డెల్టా కాలువలకు నీటి విడుదల

- యుద్ధ ప్రాతిపదికన కాలువల మరమ్మతులు
- జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సీదిరి అప్పలరాజు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఈ ఏడాది జూన్ ఒకటో తేదీ నాటికి సాగు నీటిని విడుదల చేయాలని నీటిపారుదల సలహా మండలి (ఐఎబి) సమావేశంలో నిర్ణయించినట్లు కాకినాడ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర పశు సంవర్ధక పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాల్లో కలెక్టర్ కృతికా శుక్లా అధ్యక్షతన నీటిపారుదల సలహా మండలి సమావేశంతో పాటు జిల్లా సమీక్షా కమిటీ (డిఆర్‌సి) సమావేశం మంత్రి అధ్యక్షతన నిర్వహించారు.

రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా, కాకినాడ ఎంపీ వంగా గీత, జడ్‌పి ఛైర్‌పర్సన్ విప్పర్తి వేణుగోపాలరావు, ఎపి స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు, కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలాక్కియా, కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్.మహేష్ కుమార్ కలిసి జిల్లాలో వివిధ కార్యక్రమాల అమలు పురోగతిని సమీక్షించారు. ఎంఎల్‌సిలు చిక్కాల రామచంద్రరావు, ఐ.వెంకటేశ్వరరావు, అనంత ఉదయ్ భాస్కర్, కాకినాడ రూరల్, అర్బన్, జగ్గంపేట, పెద్దాపురం ఎంఎల్‌ఎలు కురసాల కన్నబాబు, ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, జ్యోతుల చంటిబాబు, నిమ్మకాయల చిన్నరాజప్ప హాజరయ్యారు.

ప్రధానంగా ఖరీఫ్-2023కు సాగునీటి ప్రణాళిక, కాలువల వ్యవస్థ మరమ్మతులు, అభివృద్ధి, ఏలేరు వ్యవస్థ పనులు, రబీ ధాన్యం సేకరణ, వేసవి తాగునీటి ప్రణాళిక, ఆసుపత్రుల్లో వైద్య సేవలు తదితరాలపై చర్చించాది. తొలుత జల వనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ జి.శ్రీనివాసరావు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఖరీఫ్-2023కు భారీ, మధ్యతరహా, మైనర్ ప్రాజెక్టుల కింద ఆయకట్టు స్థిరీకరణ స్థితిగతులను వివరించారు. వివిధ నియోజకవర్గాల్లో రూ.3.93 కోట్లతో ఆపరేషన్, మెయింటెనెన్స్ పనులు చేపట్టనున్నట్టు వివరించారు. కాలువల మూసివేత సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ అత్యంత ప్రాధాన్యమున్న పనులను పూర్తి చేయాలని సభ్యులు కోరగా నామినేషన్ పద్ధతిలో పనులు కేటాయించి నీటి విడుదల నాటికి కాలువ వ్యవస్థలను పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉంచనున్నట్లు కలెక్టర్ కృతికా శుక్లా వెల్లడించారు. గుర్రపుడెక్క, పూడిక తొలగింపుతో పాటు ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

డిఆర్‌సి సమావేశంలో పాల్గొన్న అధికారులు, మంత్రులు, తదితరులు

బొండాలు కొనుగోలు చేస్తాం

రబీ సీజన్‌కు సంబంధించి బొండాలు రకం ధాన్యం కొనుగోళ్లపై సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు జరుగుతోందని, బొండాలు రకం ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

తాగునీటి సమస్యపై చర్చ

వేసవి తాగునీటి ప్రణాళికపై జరిగిన చర్చ సందర్భంగా ఇప్పటికే 15 సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులకు గాను 10 చెరువులను పూర్తిస్థాయిలో నింపామని.. మిగిలిన చెరువులను వారం రోజుల్లో నింపడం పూర్తవుతుందని గ్రామీణ నీటి సరఫరా అధికారులు వివరించారు. పిఠాపురం టౌన్ కెనాల్ ఆధునికీకరణ పనులతో పాటు శివారు భూములకు సైతం సాగునీరు అందేలా చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఎంపి వంగా గీత సమావేశంలో చర్చించారు.

దళారుల ప్రమేయం లేకుండా ధాన్యం కొనుగోళ్లు : మంత్రి అప్పలరాజు

దళారుల ప్రమేయం లేకుండా రైతు భరోసా కేంద్రాల ద్వారా మద్దతు ధరకు రబీ ధాన్యం కొనుగోలు పూర్తి పారదర్శకంగా చేస్తామని కాకినాడ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర పశు సంవర్ధక పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. నీటిపారుదల సలహా మండలి (ఐఎబి), జిల్లా సమీక్షా కమిటీ (డిఆర్‌సి) సమావేశాల అనంతరం ఆయన వీడియాతో మాట్లాడారు. అక్టోబర్, నవంబర్‌లోని తుపాన్లకు పంట దొరక్కుండా ఉండేందుకు ముందుగానే అంటే జూన్ 1వ తేదీనే నీటిని విడుదల చేసి ఖరీఫ్ పంట ప్రణాళికను అమలు చేస్తున్నట్లు తెలిపారు. గతేడాది అంచనాలకు మించి 20 నుంచి 25 శాతం మేర దిగుబడి పెరిగిందన్నారు. ఈసారి కూడా చివరి ఎకరా వరకూ సాగునీరు పూర్తిస్థాయిలో అందిస్తామని స్పష్టం చేశారు. కాలువల మూసివేత సమయంలో కాలువల్లో పూడకతీత, గుర్రపుడెక్క తొలగింపునకు, మరమ్మతులకు చర్యలు తీసుకుంటామన్నారు. వేసవిలో ఎక్కడా తాగునీటికి ఇబ్బంది లేకుండా ప్రణాళికాయుత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నాటుసారా, గంజాయిని పూర్తిస్థాయిలో నిర్మూలిస్తున్నట్టు వెల్లడించారు. నాడు-నేడు విధానంలో ప్రభుత్వ పాఠశాలలను, ఆసుపత్రులను అభివృద్ధి చేసినట్లు వివరించారు. నవరత్నాలు ద్వారా సమాజంలోని పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నట్టు తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు.

అశ్రునయనాలతో వసంత్ కుమార్‌కు వీడ్కోలు

ప్రజాశక్తి-అమలాపురం

ప్రజా ఉద్యమ నేత, కెవిపిఎస్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యదర్శి, పచ్చిమాల వసంత కుమార్ (52) గురువారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందారు. కొద్దిపాటి అనారోగ్యంతో అమలాపురం కిమ్స్ ఆసుపత్రికి వెళ్లిన వసంత కుమార్ ఆరోగ్యం ఒకసారిగా ఆరోగ్యం క్షీణించడంతో ఆసుపత్రిలోనే మృతి చెందారు. వసంత కుమార్ మృతదేహాన్ని ఆయన స్వగ్రామమైన వన్నె చింతలపూడి అంబేద్కర్ నగర్‌కు తరలించారు. శుక్రవారం సాయంత్రం వసంత కుమార్ అంత్యక్రియలు కుటుంబ సభ్యులు, ప్రజాసంఘాల నాయకులు, సిపిఎం అభిమానుల మధ్య నిర్వహించారు. వసంత్ కుమార్‌కు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. వసంత కుమార్ విద్యార్థి దశ నుంచీ ఎస్ఎఫ్ఐ నాయకునిగా చురుకైన పాత్ర పోషించారు. ప్రజాశక్తి దినపత్రిక విలేకరిగా కొంతకాలం పని చేశారు. ప్రజా సంఘాల నాయకునిగా ఎన్నో ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారు. వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు తదితర ప్రజా సంఘాల్లో పని చేసిన వసంత కుమార్ ప్రస్తుతం కెవిపిఎస్ జిల్లా కార్యదర్శిగా పని చేస్తున్నారు. ఆయన కుటుంబ సభ్యులను సిపిఎం, ప్రజా సంఘాలు, దళిత సంఘా లు, పలు పార్టీల నాయకులు పరామర్శించారు.

వసంతకుమార్ భౌతికకాయం వద్ద నాయకుల నివాళి

ఘనంగా పౌరసేవల దినోత్సవం

ప్రజాశక్తి-అమలాపురం

ప్రతి ఏటా ఏప్రిల్ 21న పౌర సేవల దినోత్స వాన్ని దేశంలోని పబ్లిక్ సర్వీస్ డిపార్ట్‌మెంట్‌లలో పని చేసే అధికా రుల సేవలను గౌరవించటానికి గుర్తుగా జరుపుకుంటారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు 16వ పౌర సేవల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ ప్రతి ఏటా ఏప్రిల్ 21న పౌర సేవల దినోత్స వాన్ని దేశంలోని పబ్లిక్ సర్వీస్ డిపార్ట్‌మెంట్లలో పని చేసే అధికా రుల సేవలను గౌరవించటానికి గుర్తుగా జరుపుకుంటారని అన్నారు. గతంలో కన్నా ప్రస్తుత ఆధునిక యుగంలో ప్రజల నుండి సేవల కొరకు ఎక్కువ డిమాండ్ ఉందన్నారు. ప్రతి సేవాంశంపై తక్షణమే స్పందించే తత్వాన్ని సివిల్ సర్వీస్ అధికారులు అలవర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు ఐఎఎస్, ఐపిఎస్ సివిల్ సర్వెంట్లు ప్రసంగించారు. కార్యక్రమంలో ముందుగా కేక్ కట్ చేశారు. తదుపరి భక్కి శివనాథరావు రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారిని జిల్లా కలెక్టం, సివిల్ సర్వీసుల బందం ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి ఎస్ శ్రీధర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర హెచ్ఎం, ఎఎస్‌పి కె లతా మాధురి, ట్రైనీ ఎస్‌పిడిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు, ఆర్‌డిఒ వసంతరాయుడు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం.దుర్గారావు దొర, జిల్లా గృహ నిర్మాణ సంస్థ ఇంజినీర్ సిహెచ్.బాబురావు, కలెక్టరేట్ పరిపా ల నాధికారి కాశీ విశ్వేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న కలెక్టర్, ఎస్‌పి, ఇతర ఉన్నతాధికారులు

రాగి జావ చలి వేంద్రం ప్రారంభం

అమలాపురం నల్లవంతెన, ఎర్రవంతెన మధ్య గల కాలభైరవ శక్తిస్థల్ నందు ఏర్పాటుచేసిన రాగిజావ చలివేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ హిమాన్షు ప్రారంభించారు. గౌతమ మహర్షి అక్షయపాత్ర ఆధ్వర్యంలో బాటసారులు, వాహన చోదకులకు రాగిజావ, మజ్జిగను ఉచితంగా పంపిణీ చేశారు.కార్యక్రమంలో తహశీల్దార్ పరమట పల్లవి, పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ యల్.విజయారెడ్డి, డాక్టర్ చీకట్ల వెంకట నారాయణ, అక్షయపాత్ర ప్రతినిధులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతూన్న ఎంపిడిఒ రాజు

11 గ్రామాల్లో ఇంటి పన్నుల వసూలు పూర్తి

ప్రజాశక్తి-మండపేట

మండలంలో 12 గ్రామ పంచాయతీలకు 11 గ్రామ పంచాయతీలలో ఇంటిపన్నుల వసూలు పూర్తికాగా ద్వారపూడిలో కోర్టు పెండింగ్ నేపథ్యంలో కొంత బకాయి రావాల్సి ఉందనిమండల అభివద్ధి అధికారి ఐదం రాజు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో చలివేంద్రాల నిర్వహణ, స్వమిత్రా సర్వే తదితర అంశాలపై మండల పరిపాలన అధికారి వివిఎస్.ప్రసాద్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల అభివృద్ధి అధికారి ఐదం రాజు మాట్లాడుతూ జగనన్న స్వచ్ఛ సంకల్పంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. స్పందన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. జెడ్.మేడపాడు, అర్తమూరు గ్రామల్లో స్వమిత్రా సర్వే త్వరితగతిని పూర్తి చేయాలని అన్నారు. వేసవి నేపథ్యంలో సచివాలయాలకు వచ్చే ప్రజలకు దాహార్తిని తీర్చడంలో భాగంగా చలివేంద్రాలు ఏర్పాటు వాటి నిర్వహణ చేపట్టాలని అన్నారు. గృహ నిర్మాణ లబ్ధిదారులకు డ్వాక్రా రుణాలు అందించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు.

రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ హిమన్షు శుక్లా అన్నారు శుక్రవారం ఆయన ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మండలంలోని లొల్ల, మెర్లపాలెం గ్రామంలో పర్యటించారు ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడారు పలు సమస్యలను రైతులు ఆయన దృష్టి తీసుకువచ్చారు. దాళ్వాలో 50 నుంచి 55 బస్తాల వరకు దిగుబడి వచ్చిందని, వ్యవసాయ శాఖ అధికారులు 40బస్తాలు తీసుకుంటున్నారని అన్నారు. 50 బస్తాలు తీసుకోవాలని రైతుల పేర్కొన్నారు. 50 బస్తాలు తీసుకునేలా మాట్లాడుతానని ఆయన హామీ ఇచ్చారు ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సీజన్ లో పెద్ద ఎత్తున మేజర్, మైనర్ పంట కాలువల పూడికతీతకు పనులకు ప్రణాళిక తయారు చేయాలని డ్వామా పథక సంచాలకులు మధుసూదన్‌కు తెలిపారు.

లొల్ల కొత్త కాలనీ. వాసులు మురుగునీరు ముందుకు వెళ్లే దారి లేదని, డ్రెయినేజీ నిర్మించాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం మెర్లపాలెం రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించారు. ఫ్యామిలీ డాక్టర్ ద్వారా అందిస్తున్న సేవలను, సంచార వైద్య శాల 104 వాహనం ద్వారా అందుతున్న సేవలను పరిశీలించి, అందిస్తున్న మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులను పరిశీలించారు. అంగనవాడీ కేంద్రాన్ని పరిశీలించి, గర్భిణులకు అందిస్తున్న సేవల విషయంలో సిబ్బంది అలసత్వంపై చర్యలు చేపట్టాలని ఆర్‌డిఒను ఆదేశించారు. గర్భిణుల ఇంటికి స్వయంగా వెళ్ళి,వారికి ప్రభుత్వం ద్వారా అందుతున్న సేవల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా హై రిస్క్ గర్భిణుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్య సిబ్బందికి తెలిపారు. గ్రామ సచివాలయాన్ని సందర్శించి సచివాలయ సిబ్బంది రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో డ్వామా పీడీ, డిపిఒ మధుసూదన్, డిఆర్‌డిఎ పీడీ డాక్టర్ శివ శంకర్ ప్రసాద్, సచివాలయాల నోడల్ అధికారి భీమేశ్వర రావు, డిఎల్‌డిఒ థామస్, జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, ఆర్‌డిఒ ముక్కంటి, ఎంపిడిఒ నాతి బుజ్జి, తహశీల్దార్ డివిఎన్.అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను కలెక్టర్ హిమాన్షు శుక్లాకు విన్నవిస్తున్న రైతులు

నూతన భవనాల ప్రారంభం

కొత్తపేట గ్రామంలో రూ.35 లక్షల లతో నిర్మించిన సచివాలయం భవనాన్ని, రూ.21. 80 లక్ష లతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం రూ. 15.75 లక్ష లతో నిర్మించిన బల్క్ మిల్క్ సెంటర్ భవనాన్ని కలెక్టర్ హిమాన్షు శుక్లాతో కలిసి ప్రభుత్వ విప్, చిర్ల జగ్గిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని కలెక్టర్, ఎంఎల్‌ఎ చిర్ల సందర్శించారు. అక్కడ చిన్నారులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు.

పలుచోట్ల రంజాన్ వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, ఇఫ్తార్ విందులు నిర్వహించారు.

రామచంద్రపురం ద్రాక్షారామ లోని జామియా మసీదులో శుక్రవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ నియోజక వర్గంలో ముస్లిములదరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ముస్లిం పెద్దలు ప్రజాప్రతినిధులు తదితరులుపాల్గొన్నారు. దాక్షారామ లోగల షియా జామియా జాఫరి మసీదు లో శుక్రవారం తో రంజాన్ మాసం ముగింపు సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

'ఇఫ్తార్' విందులో పాల్గొన్న మంత్రి వేణు

మండపేట స్థానిక సంగమేశ్వర కాలనీలోని ఎంపిపి పాఠశాల్లో ముందస్తు రంజాన్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రంజాన్ పండుగ విశిష్టతను ప్రధానోపాధ్యాయులు చిట్టూరి వెంకట శ్రీధర్ విద్యార్థులు వివరించారు. అనంతరం విద్యార్థులు ఒకరికొకరు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో షేక్ మహమ్మద్ బాషా, షేక్ అమీరున్నిషా, ఉపాధ్యాయులు బోనం సునీత, పి.శేషారత్నం పాల్గొన్నారు. **రాజోలు** రాజోల మసీద్ లో ముస్లిములు ఏర్పాటు వేసిన ఇఫ్తార్ విందులో శుక్రవారం రాజోలు ఎంఎల్‌ఎ రాపాక వరప్రసాదరావు, రాజోలు సర్పంచ్ రేవు జ్యోతి, చెల్లింగి ఈశ్వరి,షేక్ జిలానీ,షేక్ మహమ్మద్ బాషా పలువురు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో రాజోలు ఎంఎల్‌ఎ రాపాక

వెంకట్రావును సత్కరిస్తున్న గ్రామస్తులు తదితరులు

అంబేద్కర్ నాటిక ప్రదర్శనకు వెంకటేశ్వరరావు సాయం

ప్రజాశక్తి-మండపేట

ఏడిదలో 'సంఘం శరణం గచ్ఛామి' అంబేద్కర్ నాటిక ప్రదర్శనకు ఆర్థిక సహకారం అందించిన ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ యడ్ల వెంకట్రావును పలువురు ఘనంగా సత్కరించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్‌జె. విద్యాసాగర్, కవి, జానపద కళాకారులు ఎర్ర సూర్య, సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, సిఐటియు నాయకురాలు కె.కృష్ణవేణి, వైసిపి నాయకులు వల్లూరి రామకృష్ణలు మాట్లాడుతూ అంబేద్కర్ నాటిక ప్రదర్శనకు ఆర్థిక సహకారం అందిం చిన వెంకట్రావు కషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జై భీమ్ యూత్ నాయకులు యడ్ల సత్య, అందుకూరి సాయి, అందుకూరి రవికుమార్ తొర్లపాటి నాని, తొర్లపాటి సతీష్, కాశి సురేష్, సిహెచ్.సుందరం, వై.రమేష్, నల్లా జోషి, బూరిగ వీర్రాజు, అందుకూరి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

'శ్రీచైతన్య'లో గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి మండపేట

తాపే శ్వరం శ్రీచైతన్య స్కూ ల్లో ప్రైమరీ విద్యా ర్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు స్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మీ నారా యణ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహి ంచారు. యుకెజి పూర్తి చేసుకుని ఒకటవ తరగతిలోకి అడుగు పెడుతున్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేశారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులలో చదువు పట్ల ఆసక్తిని పెంపొం దించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాము, ప్రైమరి ఇన్‌ఛార్జి ఉమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-కొత్తపేట

పేదల అభ్యున్న తే లక్ష్యంగా అర్హులందరికీ వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోందని ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని వాడపాలెం గ్రామంలో శుక్రవారం గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ఈ సందర్భంగా చిర్ల మాట్లాడుతూ వాడపాలెం గ్రామంలో గత 4 సంవత్సరాల కాలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన బిసి లబ్ధిదారులకు రూ.3 కోట్ల 59 లక్షల 45 వేల 508, ఎస్‌సి లబ్ధిదారులకు రూ.3 కోట్ల 55 లక్షల 53 వేల 447, ఎస్‌టి లబ్ధిదారులకు రూ.20 లక్షల 34 వేల 97, మైనారిటీ లబ్ధిదారులకు రూ.2 లక్షల 14 వేల 414, కాపు లబ్ధిదారులకు రూ.13 కోట్ల 48 లక్షల 17, 001, ఇతర సామాజిక వర్గాల లబ్ధిదారులకు రూ.95 లక్షల 38 వేల 323, వెరసి మొత్తం వాడపాలెం గ్రామంలో రూ.21 కోట్ల 78 లక్షల 2 వేల 790 మేర లబ్ది చేకూర్చారన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

పథకాలు వివరిస్తున్న ఎంఎల్‌ఎ జగ్గిరెడ్డి

తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వేసవి దృష్ట్యా మండలం, గ్రామాల్లో తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపిడిఒ నాతి బుజ్జి పేర్కొన్నారు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయము నందు పంచాయితీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఎంపిడిఒ మాట్లాడుతూ హౌసింగ్ ఇకెవైసిలో మిగిలి ఉన్న డేటాను పూర్తి చేయాలన్నారు. గర్భిణులకు, చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పోషక ఆహారములో భాగంగా పంచాయితీ కార్యదర్శులు ఎఎన్‌యంలు, మహిళా పోలీసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి సంరక్షణకు తగు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాలలో తాగునీటి ఎద్దడి లేకుండా పంచాయితీ కార్యదర్శులు తగు చర్యలు చేపట్టవలసినదిగా తెలియజేశారు. అదే విధంగా గ్రామాలలో ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో పగటి పూట వెలుగుతున్న వీధి లైట్లు పై అందరు పంచాయితీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వాటికి అవసరమైన స్విచ్ బోర్డు లు ఏర్పాటు చేయలన్నారు.

పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన

ప్రజాశక్తి-ఆత్రేయపురం

పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందనిమండల అబివద్ధి అధికారి నాతి బుజ్జి అన్నారు. పాఠశాల సామాజిక తనిఖీపై ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు శుక్రవారం మండల విద్యాశాఖాధికారి పివి. ప్రసాదరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న నాతి బుజ్జి మాట్లాడుతూ పాఠశాలల అభివద్ధిలో ఉపాధ్యాయులతో పాటు పేరెంట్స్ కమిటీ భాగస్వాములు కావాలన్నారు. జిల్లా ఎఎల్ఎస్ కో ఆర్డినేటర్ రమేష్ బాబు మాట్లాడుతూ సపోర్టింగ్ ఆంధ్రాస్ లెర్నింగ్ ట్రాన్స్‌ఫార్మేషన్ అనే కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ, విద్యార్థులు 'స్కూల్ ఫర్ ఫార్మెన్స్ యాప్ ద్వారా ఈనెల 29 లోపు సర్వే పూర్తి చేయాలన్నారు. నాడు నేడు మొదటి దశకు ముందు పాఠశాలలు ఏవిధంగా ఉన్నాయో యాప్ ద్వారా అప్లోడ్ చేయాలని అన్నారు.

సేవా సంఘాలు మెరుగైన సేవలు అందించాలి

ప్రజాశక్తి -మామిడికుదురు(పి.గన్నవరం)

సేవా సంఘాలు ప్రజలకు మెరుగైన సేవలందిం చాలని పి.గన్నవరం ఎంఎల్‌ఎ చిట్టి బాబు అన్నారు. యర్రం శెట్టివారి పాలెం ఆంజనే యస్వామి గుడి ఆత్మ బంధువు సేవా సంఘం (తాడేపల్లిగూడెం) నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని శుక్రవారం ఎంఎల్‌ఎ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అంబటి భూలక్ష్మి సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షులు తోలేటి బంగారు నాయుడు, బెల్లంపూడి సర్పంచ్ బండి మహాలక్ష్మి, ఎంపిటిసి సమాఖ్య సూరయ్య కాపు, పితాని నరసింహారావు, వైద్య బందం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ చిట్టిబాబు

ఘనంగా సత్తిబాబు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-అమలాపురం

విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం సీనియర్ నాయకులు వరద సత్తిబాబు పుట్టినరోజు వేడుకలు శుక్రవారం విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు, పెద్దలు యువత వరద సత్తిబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కటింగ్ చేశారు. కార్యక్రమంలో ఇంజరుపు బ్రహ్మప్రకాష్, వీర్ని శేషుబాబు, కటోజు సుబ్బారావు, అనుపోజు శ్రీనివాస్, తాళాబత్తుల లక్ష్మణరావు, తాళాబత్తుల కొండ, అనుపోజు భగవాన్, భరిణికాని బాబు, ఓడూరి ఫణి తదితరులు పాల్గొన్నారు.

కేక్ కటింగ్ చేస్తున్న దృశ్యం

గొల్లపల్లి సమక్షంలోటిడిపిలో చేరిన వైసిపిశ్రేణులు

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి - మామిడికుదురు

గోగన్నమఠంలో టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు సమక్షంలో వైసిపి నుంచి యువ నాయకులు టిడిపిలో చేరారు. మండల టిడిపి అధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మాట్లాడుతూ నవసమాజ నిర్మాణం కోసం మీరంతా కృషిచేయాలన్నారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానిం చారు. కార్యక్రమంలో రాజోలు ఎంపిపి కేతా శ్రీను, బోణం బాబు,సుదా బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

40 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

వైఎస్ఆర్ కంటి వెలుగులో భాగంగా అంగరలో శుక్రవారం 40 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి వైద్య నిపుణులు ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. 25 మందికి ఉచితంగా కళ్లద్దాలను అందజేశారు.

కార్టూ'నిజం'

ఇలాంటి వాడిని నెగ్గిస్తే..
రేపు మన పరిస్థితి ఏమిటి..!!

నేరాలు ఘోరాలు

పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న బాధితులు

చిట్టీల పేరుతో మోసం రూ.కోటితో పరార్

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామానికి చెందిన పంచాయతీ వార్డు సభ్యుడు రాసంశెట్టి శివ చిట్టీల పేరుతో, అధిక వడ్డీలు ఇస్తాననే పేరుతో ప్రజల నుండి సుమారు కోటి రూపాయలు వరకు వసూలు చేసి వారం రోజుల క్రితం కుటుంబంతో సహా పరారయ్యాడు. అతనికి సొమ్ము ఇచ్చిన బాధితులు శుక్రవారం పెద్దాపురం పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన నిర్వహించి ఎస్ఐ వి సురేష్ కు ఫిర్యాదు అందజేశారు. దీనిపై ఎస్ఐ సురేష్ కేసు నమోదు చేశారు.

రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-రాజోలు

రాజోలు మండలం చింతలపల్లి పోతుమట్ల సమీపంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని, సివిల్ సప్లయి అధికారులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. వివరాలు ఇవి.. సఖినేటిపల్లి మండలం మోరిపోడు గ్రామానికి చెందిన చెట్ల నవీన్ వ్యాన్‌లో పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తుండగా అధికారులు పట్టుకుని సుమారు ఎనిమిది క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని, వ్యాన్ ను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో రాజోలు ఎస్ఐ పథ్వి, సివిల్ సప్లయి అధికారి డి.శ్రీనివాస్, ఎమ్ఎల్ఎస్ పాయింట్ ఇంచార్జి వడ్డీ వెంకట్, రెవెన్యూ సిబ్బంది పాల్గన్నారు.

'అడిషనల్ ఎస్ఐ ప్రసాద్‌కు సత్కారం

ప్రజాశక్తి-రాజోలు

ఇటీవల రాజోలు అడిషనల్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన కెఎస్‌వి.సత్య ప్రసాద్ ను శుక్రవారం పొదలాడ గ్రామ పెద్దలు కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయనను సత్కారించారు. పొదలాడ సర్పంచ్ కడలి సత్యనారాయణ, ఎంపిటిసి సభ్యుడు శిరిగినీడి సత్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కాంద్రేగుల సత్యనారాయణ తదితరుల పాల్గొన్నారు.

బిసి నాయకుల సమావేశం విజయవంతం

ప్రజాశక్తి-రామచంద్రపురం

నియోజకవర్గంలోని మైనార్టీ బిసిల నాయకులు ఏర్పాటు చేసిన సమావేశం విజయవంతమైందని బిసి సేన నియోజకవర్గ నాయకులు యాట్ల నాగేశ్వరరావు అన్నారు. ఆయన శుక్రవారం మాట్లాడుతూ పలువురు నేతలు సమావేశానికి ఆటంకాలు కల్పించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము సమావేశానికి ఒప్పందం చేసుకున్న కల్యాణమండపం సమావేశానికి ఇవ్వకుండా ఆటంకాలు సృష్టించారని దీనితో సమావేశాన్ని వేరేచోటక మార్చాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరాలకు అంతరాయం కలిగించారని అయినప్పటికీ మైనార్టీ బిసిల సంఘాలు 21 సంఘాలు నాయకులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు నాగేశ్వరరావు వివరించారు.

పశు పెంపకంపై ఆసక్తి పెంచుకోవాలి

ప్రజాశక్తి-కాట్రేనికోన

రైతులలో పశుపెంపకం పై ఆసక్తిని పెంచడం కోసమే లేగ దూడల ప్రదర్శన వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామనిజిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ ఎ.జైపాల్ అన్నారు. చెయ్యేరులో శుక్రవారం లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో రైతులకు బహుమతులు స్థానిక సర్పంచ్ సురేష్, నాయకులు నడింపల్లి సూర్య నారాయణ రాజు, అధికారులు అందజేశారు

ఉపాధి పనులపై అవగాహన

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఉపాధి హామీ పనులపై మేట్లకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. టెక్నికల్ అసిస్టెంట్ సురేంద్రబాబు మాట్లాడూతూ కె.గంగవరం మండలంలోని శివల గ్రామ పంచాయతీ లో ఉపాధి హామీ చట్టం పనులకు రూ.45 లక్షలు మంజూరు అయ్యాయన్నారు. గ్రామంలో 575 జాబ్ కార్డులు ఉండగామొత్తం 123లు పనులు గుర్తించామన్నారు. మంజూరైన రూ.45,40,166లకు అనుమతులు ఇచ్చామన్నారు. ఉపాధి పనులు, విధి విధానాలు గురించి మేట్లకు వివరించారు. **కపిలేశ్వరపురం** పడమర ఖండ్రిక గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎన్ఆర్ఇజిఎస్ జెఇ సుబ్రమణ్యం శుక్రవారం పరిశీలించారు .

ఎన్.పెదపాలెంలో 'ఇదేం కర్మ '

ప్రజాశక్తి-అయినవిల్లి

ఎన్.పెదపాలెంలో టిడిపి గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శి రాయుడు సత్యనారాయణ, ఆకుల భీమేశ్వరావు అధ్యక్షతన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. అమలాపురం పార్లమెంట్ టిడిపి ఇంచార్జి, పి.గన్నవరం నియోజకవర్గం కన్వీనర్ గంటి హరీష్ మాథూర్ బాలయోగి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికీ తిరుగుతూ వైసిపి ప్రభుత్వంలో సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరించారు. మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు చిట్టూరి శ్రీనివాస్, కుడుపూడి దుర్గారావు ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విభిన్న ప్రతిభవంతుల కమిటీ కార్యదర్శి కళ్లేపల్లి వెంకట సుబ్బరాజు, ఎంబిసి కన్వీనర్ పెంద్ర రమేష్, అమలాపురం పార్లమెంట్ మెయిన్ కమిటీ కోశాధికారి సయ్యపురాజు వెంకట సత్యనారాయణరాజు, ఎస్సి సెల్ అధికార ప్రతినిధి మోత వెంకటేశ్వరావు, తెలుగు రైతు వర్రే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు టోపీల పంపిణీ

ప్రజాశక్తి-మండపేట

స్థానిక మున్సిపల్ కార్యాలయం పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు టోపీలను శానిటరీ ఇన్‌స్పెక్టర్ లావణ్య శుక్రవారం అందజేశారు. ఆమె మాట్లాడుతూ ఎండ నుంచి సంరక్షణలో భాగంగా టోపీలు అందజేశామన్నారు. వేసవిలో కార్మికులు తగు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలన్నారు.

యానాం వార్తలు

మల్లాడిని పరామర్శిస్తున్న పుదుచ్చేరి ఎ ఎంఎల్ఎలు ఆర్ముగం,లక్ష్మీకాంత్,భాస్కర్

మల్లాడికి పుదుచ్చేరి ఎంఎల్ఎల పరామర్శ

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ఈనెల 18న పుదుచ్చేరి నుండి చెన్నై ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే మార్గ మధ్యలో కారు ప్రమాదానికి గురై స్వల్ప గాయాలతో బయటపడి ఇంటికి చేరుకున్న మల్లాడిని పుదుచ్చేరి ఎంఎల్ఎలు ఆర్ముగం, లక్ష్మీకాంత్, భాస్కర్‌లు శుక్రవారం ఆయన స్వగహంలో కలిశారు. ఈ సందర్భంగా ప్రమాదానికి గల కారణాలు, ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మల్లాడిని చూడడానికి నియోజకవర్గ నాయకులు, ప్రముఖులు, మల్లాడి అభిమానులు కార్యకర్తలు తరలివచ్చారు.

మల్లాడి స్వగృహంలో ఇఫ్తార్ విందు

ముస్లిములకు మల్లాడి ఇఫ్తార్ విందు

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లింలకు శుక్రవారం సాయంత్రం ఇఫ్తార్ విందు ను పుదుచ్చేరి ప్రభుత్వ డీల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కష్ణా రావు ఏర్పాటు చేశారు. యానాంలో ఉన్న జామియా మసీదు, ఫెర్రీ రోడ్డులో ఉన్న రెండు మసీదులో ఇచ్చారు. రోడ్డు ప్రమాదం కారణంగా మసీదులో జరిగిన ప్రార్ధనలో మల్లాడి కష్ణారావు పాల్గొలేకపోవడంతో తన స్వగహానికి పెద్ద మసీదులో పెద్దలు, నిర్వాహకులు వెళ్లి కలిశారు.అనంతరం ప్రార్ధన చేసి దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మల్లాడి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యానాం కాజీ ఎంఎ ఫైజుద్దీన్, ఎండి భాషా,హుస్సేన్, ఇమ్రాన్, సుభాన్, షాబాజ్, షేక్ వలీ బాషా పాల్గొన్నారు.

రొయ్యల చెరువులకు బీమా చేయించాలి

యానాం నియోజకవర్గంలో ఉన్న రొయ్యల చెరువులకు నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డ్ ద్వారా బీమా చేయించుకోవాలని ఎన్ఎఫ్‌డిబి సంస్థ సీనియర్ ఎగ్జిక్యూటివ్ అజిత్ స్టాలిన్ తెలిపారు.ఈ మేరకు శుక్రవారం ఆర్ ఏ ఓ మునిస్వామి, మత్స్య శాఖ సిబ్బందితో కలిసి ఆయన రొయ్యల చెరువులను పరిశీలించారు. అనంతరం ఆక్వా రైతులకు, సొసైటీ ప్రెసిడెంట్‌లకు ప్రధానమంత్రి మత్స్య సంపద యోజనపై అవగాహన కల్పించారు. చెరువులకు బీమా క్లెయిమ్స్ ఎలా చేయాలో వివరించారు.

ప్రైవేటు పాఠశాలల్లో ప్రవేశానికి 23 మంది ఎంపిక

ప్రజాశక్తి - పెద్దాపురం

ఉచిత విద్యా హక్కు చట్టంలో భాగంగా ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం సీట్లు పేద కుటుంబాల పిల్లలకు కేటాయించే కార్యక్రమంలో భాగంగా మొదటి విడతగా పెద్దాపురం మండల పరిధిలో ఒకటో తరగతిలో ప్రవేశానికి 23 మంది విద్యార్థులను ప్రైవేటు పాఠశాలలు ఎంపిక చేశాయని ఎంఇఒ సిహెచ్ వి సత్యనారాయణ శుక్రవారం తెలిపారు. కొత్తగా ఎంపికైన విద్యార్థులు ఈ నెల 23 వ తేదీన తమకు కేటాయించిన పాఠశాలల్లో చేరవలసి ఉందన్నారు.

గ్రామాల్లో చలివేంద్రాల ఏర్పాటు

ప్రజాశక్తి-యంత్రాంగం

పలు గ్రామాల్లో శుక్రవారం చలివేంద్రాలను ఏర్పాటుచేశారు. బాటసారాలకు మంచినీరు, మజ్జిగ పంపిణీ చేశారు. వివరాలు ఇవి..

తాపేశ్వరంలోచలివేంద్రాన్నిప్రారంభిస్తున్నసర్పంచ్

మండపేట తాపేశ్వరం గ్రామంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ వాసంశెట్టి రాజరాజేశ్వరి శ్రీను శుక్రవారం ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటుచేసిన వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులను అభినందించారు. తొలిరోజు బాటసారులు, ప్రయాణికులకు మజ్జిగను అందజేశారు. ఈ కార్యక్రమం వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు టి.శ్రీనువాసు, ఈ.లక్ష్మినరసింహమ్మ, విజయ్ దుర్గారావు, మనోహర్, ఎన్.సురేష్, సిహెచ్.ఉమా మహేశ్వరి, రమణమూర్తి, రామలక్ష్మి పాల్గొన్నారు. **రాజోలు** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు సోంపల్లి సర్పంచ్ కట్టా శ్రీనివాస్ రావు తెలిపారు. సోంపల్లి శివాలయం సెంటర్లో జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన చలివేంద్రంలో సోంపల్లి గ్రామ కార్యదర్శి రజనీ ఆర్థిక సాయంతో శుక్రవారం మజ్జిగ పంపిణీ చేశారు. సర్పంచ్ మాట్లా డుతూ వేసవి దృష్ట్యా దాతల సహకారంతో చలి వేంద్రం నిర్వహిస్తున్నామని అన్నారు.

అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని డిమాండ్

ప్రజాశక్తి-మండపేట

మసీదు వద్ద అక్రమ నిర్మాణంతో జంక్షన్ ఇరుకుగా మారిందని, అక్రమ నిర్మాణం తొలగించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కామన ప్రభాకరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కలువపువ్వు సెంటర్ లోని మసీదు స్థల వివాదంపై ఎంఎల్‌సి తోట త్రిమూర్తులను ప్రశ్నిస్తే ఎవరెవరో సమాధానం చెబుతున్నారన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పిల్లి అప్పన్న, కె దుర్గారావు, కె వెంకట సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారాన్ని సద్వినియోగం చేసుకోండి

- మంత్రులు సీదిరి అప్పలరాజు, దాడిశెట్టి రాజా

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

ఫ్యాక్టరీ యాజమాన్యం, ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక పరిహారాన్ని సద్వినియోగం చేసుకుని కుటుంబాలను అభివృద్ధి చేసుకోవాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజాలు పిలుపునిచ్చారు. పెద్దాపురం మండలం, జి.రాగంపేటలోని ఎఎస్ అగ్రోస్ ఫ్యాక్టరీలో గత ఫిబ్రవరి నెల 9వ తేదీన జరిగిన ప్రమాదంలో మరణించిన ఏడుగురు కార్మికుల కుటుంబాలకు ఒక్కక్కరికీ ఫ్యాక్టరీ యాజమాన్యం రూ.25 లక్షలు, ప్రభుత్వం రూ.25 లక్షలు వెరశి రూ.50 లక్షలు ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, ఆర్అండ్‌బి మంత్రి దాడిశెట్టి రాజాలు పంపిణీ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ కోర్టు హాలులో నిర్వహించిన కార్యక్రమంలో ఈ మేరకు మతుల కుటుంబాలు రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఎక్స్‌గ్రేషియా మొత్తం రూ.25 లక్షలు, ఆయిల్ ఫ్యాక్టరీ వర్క్స్‌మన్ కాంపన్‌సేషన్ చట్టం కింద చెల్లించిన రూ.25 లక్షలు వెరసి మొత్తం రూ.50 లక్షల చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ ప్రమాదంలో అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలానికి చెందిన ఎస్.టి వర్గానికి చెందిన ఐదుగురు వ్యక్తులు, పెద్దాపురం మండలం పులిమేరుకు చెందిన ఇరువురు బిసి వర్గానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మరణించారు. మతులు వెచ్చంగి కృష్ణ, వెచ్చంగి నరసింహ, వెచ్చంగి సాగర్, కురవడు బొంజుబాబు, కుర్రా రామారావు (ఎఎస్ఆర్ జిల్లా), కట్టమూరి జగదీష్, యల్లమిల్లి దుర్గాప్రసాద్ కుటుంబ సభ్యులకు మంత్రి ఈ సహాయాలను అందజేశారు. ప్రమాదవశాత్తు కుటుంబాన్ని పోషించే వ్యక్తి మరణం ఆ కుటుంబానికి తీరని లోటని, ఆ లోటును కొంతవరకైనా తీర్చి, ఆయా కుటుంబాలను ఆదుకు నేందుకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఆప్తులను కొల్పోయిన కుటుంబాలకు అర్హత మేరకు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు

బాధిత కుటుంబాలకు పరిహారం డిడిలు అందజేస్తున్న మంత్రులు అప్పలరాజు, రాజా, ఎంపి గీత, కలెక్టర్ కృతికాశుక్లా

అందిస్తామన్నారు. జి.రాగంపేట సంఘటన మతుల్లో 5గురు ఎస్.టి.ల కుటుంబాలకు సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా లక్ష రూపాయల సహాయాన్ని ఎఎస్ఆర్ జిల్లా కలెక్టర్ ఇప్పటికే జారీ చేశారని, అలాగే ఒక్కొక్క కుటుంబానికి ఎకరం భూమి పంపిణీకి ప్రతిపాదించడం జరిగిందన్నారు. అలాగే మృతులలో వైఎస్ఆర్ బీమా పథకం కింద అర్హులైన నలుగురికి కుటుంబాలకు ఒక్కక్కరికీ ఐదు లక్షల పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా, కాకినాడ ఎంపి వంగా గీత, కలెక్టర్ కృతికా శుక్లా, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, అరకు ఎంఎల్ఎ చెట్టి ఫాల్గుని, పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు, కాకినాడ సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు, ప్రత్తిపాడు ఎంఎల్ఎ పర్వత పూర్ణచంద్రప్రసాద్, డిఆర్ఓ కె.శ్రీధరరెడ్డి, పెద్దాపురం ఆర్డిఓ జె.సీతారామారావు, ఫాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ వి.రాధాకష్ణ, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లాబర్ జి. లక్ష్మీనరసయ్య, తహశీల్దార్‌లు వజ్రపు జితేంద్ర, శివకుమార్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

కూలీల కుటుంబాలకు పరిహారం అందజేత

గోడకూలిన ఘటనలో మృతుల ఒక్కో కుటుంబానికి రూ.12.25 లక్షలు

ప్రజాశక్తి - సామర్లకోట

పట్టణం బలుసుల పేటలో రెండు రోజుల క్రితం చర్చి నిర్మాణ పనుల్లో భాగంగా గోడ కూలి ఇద్దరు కూలీలు మృతి చెందిన సంఘటనకు సంబం ధించి మతుల కుటుంబాలకు, తీవ్రంగా గాయపడిన కూలీ కుటుంబానికి పరిహారాన్ని శుక్రవారం అందజేశారు. ఒక్కో కుటుంబానికి రూ.12.25 లక్షల చొప్పున మూడు కుటుంబాలకు చర్చి నిర్వాహకులు కాకినాడకు చెందిన పాస్టర్ విజయ్‌కుమార్ నగదు రూపంలో సాయంత్రం కుటుంబాలకు అందజేశారు. చర్చి గోడ కూలిన ప్రమాదంలో పెట్టారు మచ్చ నాగేశ్వరరావు మృతి చెందిన విషయం పాఠకులకు తెలిసిందే. ప్రమాదంలో మరో కూలీకి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదానికి సంబంధించి ఆ కుటుంబాలకు న్యాయం చేయాలని తెలుగుదేశం, జనసేన పార్టీలు గత రెండు రోజులుగా పోలీస్ స్టేషన్ వద్ద కాకినాడలోని ధర్నా చౌక్ వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కాగా శుక్రవారం కాకినాడలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమంలో చర్చి యజమాని, జనసేన పెద్దా పురం నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మల రామస్వామి (బాబు), ఇతర దళిత సంఘాల నాయకులు మధ్య చర్చలు సఫలమయ్యాయి. దానితో కుటుంబా లకు ఒక్కొక్కరికి రూ. 12.25 లక్షల చొప్పున పరిహారం అందించేందుకు పాస్టర్ విజయ్ కుమార్ అంగీకరించారు. దీంతో నాయకులు ఆందోళనను విరమించారు. అనంతరం సాయంత్రం సామర్లకోటలోని బలుసుల పేటలకు గల బాధిత కుటుంబాలకు పాస్టర్ విజయ్‌కుమార్, మండల పాస్టర్ అసోసియేషన్ నాయకుల సమక్షంలో కుటుంబాలకు పరిహారాన్ని అందజేశారు. బాధిత కుటుంబాలకు పరిహారం విషయంలో గత రెండు రోజులుగా ఎంతో కృషి చేసిన ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మల

బాధిత కుటుంబానికి పరిహారం అందిస్తున్న చర్చి నిర్వాహకులు, నాయకులు

బాబు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు లకు, ఆయా పార్టీల నాయకులకు, కుల వివక్ష పోరాట సమితి నాయకులకు బాధిత కుటుంబాలు కతజ్ఞతలు తెలిపారు. కాగా బాధ్యత కుటుంబాల పక్షంగా పోరాడిన వారిలో 13 వ వార్డు కౌన్సిలర్ నేతల హరిబాబు, కెవిపిఎస్ జిల్లా నాయకులు పిట్టా వరప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు అడబాల కుమారస్వామి, అందుగుల జార్జి చక్రవర్తి, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, జనసేన నాయకులు సరోజ వాసు, మంచెం సాయిబాబు, పిట్టా జానకి రామారావు తదితరులకు బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపారు. పరిహార సొమ్ముతో బాధిత కుటుంబాలు వారి పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దుకోవాలని జనసేన ఇన్చార్జి తుమ్మల బాబు, మండల పాస్టర్ అసోసియేషన్ నాయకులు జే జయరాజు తదితరులు కుటుంబాలకు సూచించారు.

పలుచోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రజాప్రతినిధులు, అధికారులు శుక్రవారం ప్రారంభించారు. **అయినవిల్లి** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద శుక్రవారం పి. గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు చేతులు మీదుగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు మండల వ్యవసాయ అధికారి వై. శోభ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు గన్నవరపు శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ నంబూరి రాంబాబు రాజు, రాష్ట్ర డైరెక్టర్ పేరి శ్రీనివాస్, వాసంశెట్టి చినబాబు, మట్టపర్తి రామారావు, సర్పంచ్ కాకర శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు** ధాన్యం కొనుగోలు చేసే సమయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తహశీల్దార్ ఐపి.శెట్టి అన్నారు. గుమ్మిలేరు, పెద్దపళ్ల గ్రామాల్లో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన రైస్ మిల్లులను తహశీల్దార్ శుక్రవారం ఎఒ సోమిరెడ్డి లక్ష్మీ లావణ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మిల్లర్లతో మాట్లాడుతూ మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని

మిల్లర్లతో మాట్లాడుతున్న ఆలమూరు తహశీల్దార్ శెట్టి

వెంటవెంటనే దిగుమతి చేసుకుని రైతులకు రశీదులు ఇచ్చేలా చూడాలన్నారు. **రామచంద్రపురం** కె.గంగవరం మండలంలోని పాణింగపల్లి లో రైతు భరోసా కేంద్రం నందు శుక్రవారం ధాన్యం కొనుగోలు ప్రారంభించారు.గ్రామ సొసైటీ ఛైర్ పర్సన్ వైట్ల అచ్యుత రామ ప్రసాద్ చేతుల మీద ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించి, ధాన్యం కాటాకు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి చీకట్ల సునీత గోపాలం, ఎంపిటిసి సభ్యులు నీతిపూడి మధుబాల వెంకట్రావు, గ్రామ వ్యవసాయ సహాయకుడు బండారు శ్రీరాములు, ధాన్యం కొనుగోలు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే వైసిపి లక్ష్యం

ప్రజాశక్తి-ఆలమూరు

ప్రజా సంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, మాజీ ఎంపిఎ తోరాటి రాంబాబు తదితరులు అన్నారు. 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో గహ సారథులు, సచివాలయ కన్వీనర్లుతో కలిచి వారు శుక్రవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వేములపల్లిలో పంటకోత ప్రయోగం

ప్రజాశక్తి-మండపేట

ద్వారపూడి శివారు వేములపల్లిలో రైతు చల్లా వీర్రాజు వరి పొలంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఎంటియు 1121 వరి పొలంలో పంటకోత ప్రయోగం శుక్రవారం చేపట్టారు. సుమారుగా 40 బస్తాల దిగుబడి వచ్చినట్లు ఎఎస్ఒ గాయత్రీ దేవి తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి

ప్రజాశక్తి-కాట్రేనికోన

ఉపాధ్యాయునికి శుక్రవారంతరగతి గదిలోనే గుండెపోటు రావడంతో మతి చెందాడు. చెయ్యేరు ప్రాథమిక పాఠశాల్లో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ఆకొండి బంగారయ్య(57) ప్రతిరోజూ మాదిరిగానే ఉదయం పాఠశాల్లో విధులకు హాజరయ్యారు. పాఠాలు బోధిస్తుండగా ఒక్కసారిగా గుండె పోటు రావడంతో ఆయన అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. విద్యార్థులకు ఏమి జరిగిందో తెలియక కేకలు వేయడంతో తోటి ఉపాధ్యాయులు చేరుకుని 108 సిబ్బందికి సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది బంగారయ్యను పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఆయన స్వగ్రామం అమలాపురం. అప్పటివరకు తమతో మాట్లాడిన తోటి ఉపాధ్యాయుడు ఇకలేరని తెలియడంతో ఉపాధ్యాయులు,విద్యార్థులు కన్నీటిపర్యంతమయ్యారు.

బంగారయ్య(ఫైల్ ఫొటో)

ఎస్‌సి, ఎస్‌టి ఫెడరేషన్ నుంచి కార్యదర్శి సుబ్రహ్మణ్యం తొలగింపు

ప్రజాశక్తి-రామచంద్రపురం

నియోజకవర్గం స్థాయిలో ఏర్పాటు చేసిన ఎస్‌సి, ఎస్‌టి ఫెడరేషన్ నుంచి సంఘ కార్యదర్శి కాటే సుబ్రహ్మణ్యంను తొలగించామని అధ్యక్షులు పోలినాటి ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ప్రసాద్ విలేకరులతో మాట్లాడుతూ మా సంఘ వాట్సప్ గ్రూపులన్నింటినీ సుబ్రహ్మణ్యం సొంత గ్రూపులుగా చేసుకుని మమ్మల్ని అడ్మిన్లుగా తొలగించారన్నారు. సుబ్రహ్మణ్యం వేరొక సంఘాన్ని ఏర్పర చుకుని ఎస్‌సి, ఎస్‌టి ఫెడరేషన్ నుంచి సంఘము నుంచి తప్పుకొంటున్నానని మాకు తెలియజేశారని ప్రసాద్ తెలిపారు. ఇప్పటినుండి సుబ్రహ్మణ్యంకు ఎస్‌సి, ఎస్‌టి ఫెడరేషన్‌కి ఎటువంటి సంబంధం లేదని ఫెడరేషన్ కార్యవర్గం తీర్మానిచిందన్నారు. కార్యక్రమంలో బుంగ రాజు, కొమ్ము సురేష్, వెంటపల్లి రామకృష్ణ, ములపర్తి ప్రభాకర్, పెమ్మి రాజకుమార్, బత్తుల సిద్ధ తదితరులు పాల్గొన్నారు.

SANDHYA INSTITUTE OF PHYSIOTHERAPY & REHABILITATION
(A Unit of SIMS Group of Institutions, Guntur.)
R.R. Road, KAKINADA-533 001, Ph: 98495 03803, 97039 84444
ADMISSION NOTIFICATION (2022-23)

COURSE	ELIGIBILITY
MPT (Master of Physiotherapy)	B.P.T.

MUNICIPAL CORPORATION :: RAJAMAHENDRAVARAM
e-Procurement Tender Notice dt.20-04-2023
Tendre Notice No. 10,18 & 19/MCR/Gen/2023-24 & 17/MCR/GGMP/2023-24 & 5/MCR/Gen/2023-24 (Short Tender) with total EC Value of Rs.50,20,939/-

Name of the Scheme	General Fund (Short Tender)	General Fund	General Funds & GGMP
No. of Works	1 Work	1 Work	3 Works
Bid Document downlode starting date	19-04-2023 at 8:00 P.M.	20-04-2023 at 8:00 P.M.	1-04-2023 at 8:00 P.M.
Bid Document downlode end date	26-04-2023 at 2:00 P.M.	28-04-2023 at 2:00 P.M.	04-05-2023 at 2:00 P.M.
Last date and time for receipt of bids	26-04-2023 at 2:30 P.M.	28-04-2023 at 2:30 P.M.	04-05-2023 at 2:30 P.M.
Commercial Bid Opening Date	26-04-2023 at 3:00 P.M.	28-04-2023 at 3:00 P.M.	04-05-2023 at 3:00 P.M.

Name & Address of the Concered Officer Comissioner, Municipal Corporation, Rajamahendravaram.
Further details can be seen @ e-procurement market place at www.tender.apeprocurement.gov.in
Sd/- K.DINESH KUMAR, IAS.,
Commissioner, Municipal Corporation, Rajamahendravaram

సంక్షిప్త వార్తలు

ఉపాధి పనుల తనిఖీ

ప్రజాశక్తి -రౌతులపూడి

మండలంలోని బలరాంపురంలో ఉపాధి హామీ పనులను ఏపిడి రమేష్ ఏపీవో లక్ష్మీనారాయణ శుక్రవారం తనిఖీ చేపట్టారు ఉదయం 6 గంటలకు పనులు ప్రారంభించి 11 గంటలకు పనులు ముగించాలని ఉపాధి కూలీలకు సూచించారు. ఆమె వెంట ఏపీవో లక్ష్మీనారాయణ లోవలక్ష్మి ఉన్నారు

నేడు సరఫరా నిలుపుదల

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం వేట్లపాలెం సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతు పనుల నిమిత్తం శనివారం ఉదయం 6 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకూ వేట్లపాలెం, హుస్సేన్‌పురం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపు చేస్తున్నట్లు ఎఇ జి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, అమలాపురం వారి కోర్టులో
O.S. 315/21
బిట్వీన్:
మల్లాడి సోమాలమ్మ -వాది
AND
పెనుపోతు వెంకట నరసమ్మ, వగైరాలు -ప్రతివాదులు
4వ ప్రతివాది:
మల్లాడి లక్ష్మి, W/o. సత్యనారాయణ, House Wife, 51 సంవత్సరములు, పెదపట్నం లంక, మామిడికుదురు మండలం, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
మీపై పై నంబరు దావా వాది పారీఖత్తు నిమిత్తం దావా వేయగా సదరు కోర్టు వారి ఆర్డరు ప్రకారం 4వ ప్రతివాది అయిన మీరు నోటీసు ఆర్డరు చేసియున్నందున ఈ ప్రకటన జారీ చేయడమైనది. సదరు దావా వాయిదా 28-04-2023 సం॥ తేదీన ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరై అభ్యంతరములు తెలుపని యెడల మీ పరోక్షమున మీ దావా పరిహరించబడును.
సి.వి.సూర్యనారాయణ
అడ్వకేట్, అమలాపురం

మహారాజశ్రీ 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 447/2022
బిట్వీన్:
కెనరా బ్యాంకు, దేవిచౌక్ బ్రాంచి, రాజమహేంద్రవరం. ...వాది
మరియు
1) బోయా పల్లవి
2) ఎ.వి.వి.సత్యనారాయణ
...ప్రతివాదులు
టు:
డి-1: బోయా పల్లవి, భర్త: భాస్కర్, హిందూ, వయస్సు 30 సం॥లు, R/o. డో.నెం. 89-11-7, గాయత్రి నగర్, హుక్కుంపేట, రాజమహేంద్రవరం రూరల్.
డి-2: ఎ.వి.వి.సత్యనారాయణ, తండ్రి: వీరాస్వామి, R/o. డో.నెం. 79-6-3, శిరిడీ సాయి నగర్, శ్యామలా నగర్ రాజమహేంద్రవరం.
ప్రకటన
పై నెంబరు గల దావాలో శ్రీ కోర్టు వారు మీకు ఎన్నిసార్లు కోర్టు ద్వారా సమన్లు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకంగా తిరస్కరించినారు. కావున మీకు పేపరు ప్రకటణ ఆర్డరు వేసినారు. మీరు పై కోర్టు వారి ఎదుట ది.05-05-2023 సం॥రం తేదీన స్వయంగా గాని, ఎవరైనా ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.
పి.వి.ఎస్.కె.శోభనాద్రి శాస్త్రి
అడ్వకేట్, రాజమండ్రి.

మహారాజశ్రీ ప॥గో॥జిల్లా 9వ అదనపు జిల్లా జడ్జి కొవ్వూరు వారి కోర్టులో
జి.డబ్ల్యు.ఒ.పి.నెం. 21/2023
పిటీషనర్లు:
1) శ్రీ శింగులూరి వీరభద్రరావు (శింగులూరి మోహన వంశీ అంజనీకుమార్ మైనర్ అయినందున తండ్రి, నేచురల్ గార్డియన్ & నెక్ట్స్ ఫ్రెండ్)
2) శ్రీ శింగులూరి సత్య సురేష్ కుమార్ (శింటులూరి కుందన శివప్రియ మరియు శింగులూరి లక్ష్మీనాగ చరణ్‌లు మైనర్లు అయినందున వారి తండ్రి, నేచురల్ గార్డియన్ & నెక్ట్స్ ఫ్రెండ్)
ప్రకటన
తూ॥గో॥జిల్లా, కొవ్వూరు సబ్ డివిజన్, కొవ్వూరు మండలం, కొవ్వూరు పట్టణం, కొవ్వూరు మున్సిపాలిటీలోని 8వ వార్డులోని ఖాళీ స్థలం 221.1/4 చ॥గ॥లోని ఆర్.ఎస్.నెం. 648/2E1, పాత అసెస్‌మెంటు నెం.1076001132, పడగొట్టిన ఇంటి డో.నెం. 8-7-17 గల ఆస్థిలోని 1వ పిటీషనరు మైనరు కుమారుని అనిర్దిష్టపు 1/9 వంతు ఆస్థి మైనరు తరపున క్రియ దస్తావేజు వ్రాసి రిజిష్టరీ చేయించి ఇచ్చుటకు 1వ పిటీషనరుకు పర్మిషన్ ఇప్పించమని అటులనే తన మైనరు పిల్లలు ఇద్దరి తరపున (వారి వాటాలు 1/9+1/9=2/9) రిజిష్టర్డు క్రయ దస్తావేజు వ్రాసి ఇచ్చుటకు 2వ పిటీషనరుకు పర్మిషన్ ఇప్పించమని కోరుచూ పిటీషనర్లు ఇరువురూ పై నెంబరు పిటీషను దాఖలు చేసినందున, అందుపై ఎవరికైనా ఎట్టి అభ్యంతరాలు ఉన్ననూ, ది.10-05-2023వ తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లకు పైన తెల్పిన శ్రీ కోర్టు వారి ఎదుట హాజరయ్యి తెలియపరచుకోవలెను. లేని ఎడల పరోక్షమందు తీర్మానించడమగునని ఇందుమూలముగా అందరికీ తెలియజేయడమైనది.
రాజాన వీరవెంకట సత్యనారాయణ
అడ్వకేట్, కొవ్వూరు. సెల్: 94916 24956

మహారాజశ్రీ అమలాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No. 579/21 in O.S. No. 192/15
చిక్కం గంగాధర్ వగైరాలు -పిటీషనర్లు
మరియు
చిక్కం రామాయ్యమ్మ వగైరాలు -రెస్పాండెంట్లు
R-11: శ్రీమతి ఎ.రామలక్ష్మి, వయస్సు 45 సం॥లు, W/o. వి.ఎస్.సురేష్, హిందు, ఇనామ్, ఫ్లాట్ నెం. 202, గిరిజా గోపాల్ అపార్ట్‌మెంట్స్, పాత పాస్‌పోర్టు ఆఫీసు ఎదురుగా, సుబ్బలక్ష్మి నగర్, విశాఖపట్నం.
ఈ నెంబరు దావా గ్రంథంలో 2వ ప్రతివాది అయిన శ్రీమతి యాళ్ళ రంగామణి గారు మరణించినందున వారికి వారసులుగా R7 to R11 లను చేర్చవలసి యుండి అందుపై మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినప్పటికి వాటిని మీకు బుద్ధిపూర్వకంగా త్రిప్పి వేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియచేయునది ఏమనగా మీరు ది. 27-04-2023 ఉదయం గం॥ 10.30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి పై వారసులను చేర్చు పిటిషన్‌లో మీకు గల అభ్యంతరములను తెలియచేయగలరు. లేనియెడల మీ పరోక్షమున పై పిటిషన్ తీర్మానించబడునని గ్రహించగలరు.
జి.యస్.నాయుడు, అడ్వకేట్
అమలాపురం సెల్:9440925462
ది.19-4-2023 9110557866